

### పోయినేడాది పంటలన్నీ పచ్చగుండె..

పోయినేడాది లెక్కన పంటలు పండుతా యని నాకున్న రెండెక రాల్లో వరి సాగుచేశా. అప్పుడప్పుడు కాల్వకు నీటిని వదల డంతో పంటంతా పచ్చగా ఉండె. అయితే కొన్ని రోజుల నుంచి నీళ్లే ఇడుస్తలేరు. దీంతో వరి పంట ఎండు ముఖం పట్టింది. ఉన్న ఒక్క బోరులో నీరు ఇంకిపో తోంది. దీంతో ఏం చేయాలో పాలు పోవడం లేదు. ఒక్క పట్టెను ఇడిసిన. పరిస్థితి ఇట్లనే ఉంటే మొత్తం పైరు ఎండగొట్టుకునే ప్రమాదం ఉంది. అధికా రులు స్పందించి నీటిని ఇడిస్తె పంటలు బతుకు తాయి లేదంటే అంతే సంగతులు.

–పాలెం అంజనమ్మ, రైతు, రంగాపురం


# నెట్టెంపాడు కింద.. ఎండుతున్న పంటలు

- 104 ప్యాకేజీ కింద రైతుల అవస్థలు



కేటీదొడ్డి మండలంలోని రంగాపురం శివారులో ఎండిపోయిన వరి

గట్టు, మార్చి 4 : నెట్టెం పాడు పథకం 104 ప్యాకేజీ కింద పంటలు ఎండిపోతున్నాయి. గతేడాది దీని కింద సాగు మంచిగా జరిగి పంటలు బాగా పండడంతో ఈసారి రైతులు అధిక విస్తీర్ణంలో పంటలను సాగుచేశారు. అయితే ర్యాలంపా డులో నీటి నిల్వ పూర్తిగా పడిపోవ డంతో పాటు వార బందీ ద్వారా సాగు నీటిని సక్రమంగా అందించక పోవ డంతో రైతులు వేసుకున్న పంటలన్నీ ఎండుదశకు చేరుకుంటున్నాయి. ఈ క్రమంలో కేటీదొడ్డి మండలంలోని మైలగడ్డ, కొండా పురం, వెంకటాపురం తదితర గ్రామాల్లోని రైతులు కలెక్టర్‌కు విన తిపత్రాన్ని అంద జేశారు. 104 ప్యాకేజీ కాల్వకు నీటిని అందించి పంటలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఇదిలావుం డగా సాగు నీరు అందక రైతులు తల్లడిల్లుతున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే అధిక విస్తీర్ణంలో సాగుచేసిన పంటలన్నీ ఎండిపోయే ప్రమాదం ఉందని రైతులు వాపో తున్నారు.



కొత్తపేటలో ఎండిపోయిన వరి

# అడుగంటిన ఆశలు

- పడిపోయిన భూగర్భ జలాలు
- ఆందోళనలో అన్నదాతలు

హన్వాడ, మార్చి 4 : హన్వాడ మండ లంలో కరువు పరిస్థితులు రోజురోజుకు ఆందోళ నకరంగా మారుతు న్నాయి. సాగునీటి వసతి లేక భూగర్భ జలాలు ఇంకిపోయి వేసిన పంటలు ఎక్కడి క్కడే ఎండిపో తన్నాయి. పొట్ట దశలో ఉన్న వరి పైర్లు రైతు కండ్ల ముందు ఎండిపోతుంటే రైతులు కన్నీటి పర్యం తమవుతు న్నారు. పంటలు సాగుకు కోసం తెచ్చిన అప్పులు ఎలా తీర్చా లని రైతులు ఆందో ళనకు గురవుతు న్నారు. మండ లం లోనే ఇప్పటి వరకు 70ఎ కరాలకు పైగా పంటలు ఎండిపో యినట్లు అధికా రులు చెబుతున్నారు. అంతేకా కుండా బోర్లు ఎండిపోవ డంతో రైతులు విచ్చ లవిడిగా బోర్లు వేస్తు న్నారు. పంటలు ఎం డుతున్న నేటికీ ఏ ఒక్క అధికారి కానీ, ప్రజా ప్ర తినిధి కానీ పరిశీలించిన దాఖలాలు లేవు. బోరు బావుల్లో నీటి మట్టం తగ్గిపోవ డంతో పంట ఎండిపో వడంతో గొర్రెల, పశువు లకు మేతగా మారుతు న్నాయి. పంటలు సాగు చేసేందుకు ఎక రాకు రూ. 20వే లకుపైగా పెట్టుబడి పెట్టగా పంటలు ఎండిపో వడంతో అన్ని విధాలా రైతులు నష్ట పో తున్నారు. బోర్ల ఉన్న కొద్ది పాటి నీటినైనా పారించుకొని పంటలు కాపా డుకుందా మనుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్ కరెంట్ కోతలతో ప్రజలు ఆందో ళన వ్యక్తం చేస్తు న్నారు. ఇప్పటికైనా అధికా రులు, ప్రజా ప్రతి నిధులు రైతుల పంటలు పరి శీలించి పంట నష్టపో యిన వారికి పరిహారం చెల్లించి ఆదుకో వాలని రైతులు కోరుతు న్నారు.

### రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి..



ఆరుగాలం పండించిన పంటలు చేతికొచ్చే సమయంలో కళ్ల ముందు పంటలు ఎండిపో తుంటే ఏమి చేయాలో దిక్కుతోచడం లేదు. ఇప్పటికే భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో పంట ఎండిపో తుంటే అప్పులు ఎలా తీర్చాలో తెలియడం లేదు. కరెంట్ కూడా సక్రమంగా రాక పోవ డంతో బోర్ల ద్వారా కూడా నీటిని పారించుకునే పరిస్థితి లేకుండా పోయింది.

– రామయ్య, రైతు, కొత్తపేట

# గన్నీ గోస!

- కొనుగోలు కేంద్రం వద్ద పల్లీ రైతుల పడిగాపులు
- ఉప్పునుంతలలో ఆర్భాటంగా ప్రారంభం
- వేరుశనగ గింజను కొనని అధికారులు
- రైతులకు నిష్ప్రయోజనంగా కేంద్రం



కుప్ప వద్ద పడిగాపులు కాస్తున్న రైతులు

ఉప్పునుంతల, మార్చి 4 : అయిపో యిన పెళ్లికి తప్పెట్లమోత అన్నట్లుగా ప్రభుత్వ తీరు ఉన్నది. మండల కేంద్ర మైన ఉప్పునుంతలలో సింగిల్‌విండో ఆధ్వర్యంలో సోమవారం ఎంతో ఆర్భాటంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ వేరు శనగ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిం చారు. రైతులు 90 శాతం పండిం చిన పంటను తక్కువ ధరకు అమ్ముకొని ఎంతో నష్టపోయారు. జనవరి, ఫిబ్రవరి నెలల్లో ఏర్పాటు చేయాల్సిన కొనుగోలు కేంద్రాన్ని రైతులు పండించిన పంటను అమ్ముకున్న తర్వాత కేంద్రాన్ని ఏర్పాటు చేయడంలో అంతర్య మేమిటని పలు వురు రైతులు ప్రశ్ని స్తున్నారు. అయినప్పటికిని సద గోడు, మొల్గర, ఇప్పకుంట తదితర గ్రామాలకు చెందిన రైతులు వెంక టరెడ్డి, బస్వారెడ్డి, లింగమయ్య తదితరులు 2000 బస్తాలను కొను గోలు కేంద్రానికి తీసుకొ చ్చారు. తమ పంటకు మద్దతు ధర లభిస్తుందన్న ఆశతో సోమవారం కిరాయి ట్రాక్టర్లలో వేరు శనగను కొను గోలు కేంద్రానికి తీసుకవ చ్చారు. తీరా చూస్తే గన్నీ బ్యాగులు లేక కొను గోళ్లు నిలిపి వేశారు. దీంతో వేరు శ నగు విక్ర యానికి తీసుకొచ్చిన రైతులు లబోది బోమం టున్నారు. రెండు రోజులుగా గోదాం వద్ద గన్నీ బ్యాగుల కోసం పడిగా పులు కాస్తున్నారు. గన్నీ బ్యాగులు కొను గోళ్లులేనప్పుడు తమను ఎందుకు రప్పిం చారని సదరు అధికారులపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



ఉప్పునుంతల కొనుగోలు కేంద్రం వద్ద వేరుశనగ ట్రాక్టర్లు

### రెండ్రోజుల నుంచి..



ఉప్పునుంతల గోదాం వద్ద ఏర్పాటు చేసిన కొను గోలు కేంద్రంలో మద్దతు ధరతో కొంత లాభం చేకూరు తుందని సోమవారం ఉదయం 11గంటలకు రెండు కిరాయి ట్రాక్టర్లలో వేరుశన గను తెచ్చాను. గన్ని బ్యాగులు లేక కొనుగోళ్లు చేయక పోవడం వల్ల రెండు రోజులనుంచి కేంద్రం లోనే పడిగా పులు కాస్తున్నా..

– లింగమయ్య, రైతు, మొల్గర

### గన్నీ బ్యాగులు కొరత ఉంది..

సకా లంలో గన్నీ బ్యాగులు రాక పోవడం వల్ల కొనుగోళ్లు చేయలేక పోయాం. రైతులు కొంత ఇబ్బం దులు పడుతుండడం వాస్తవం. గన్నీ బ్యాగులు వచ్చిన వెంటనే కొను గోలు ప్రారంభిస్తాం.

– రవీందర్‌రావు, సీఈవో, పీఏసీసీఎస్, ఉప్పునుంతల



ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లోని డస్టును బయటకు తెస్తున్న కన్వేయర్ బెల్టు

- 11 రోజుల తర్వాత పునరుద్ధరణ
- ఎస్ఎల్‌బీసీ రెస్క్యూ టీమ్ ఆపరేషన్‌లో స్వల్ప పురోగతి
- గంటకు 800 టన్నుల మట్టి, బురద బయటకు..
- టన్నెల్‌లో ఇంకా లభించని కార్మికుల ఆచూకీ
- పరిశీలించిన నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ ప్రతినిధులు
- వేగంగా సహాయక చర్యలు



పర్యవేక్షిస్తున్న అధికారులు

# ఎట్టకేలకు..

## కదిలిన కన్వేయర్ బెల్ట్

అచ్చంపేట, మార్చి 4 : శ్రీశైలం ఎడమగట్టు ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంలో పూర్తిగా దెబ్బతిన్న తెగిపోయిన కన్వేయర్ బెల్టును ఎట్టకేలకు పునరుద్ధరించారు. కన్వేయర్ బెల్టు పునరుద్ధరణతో సహా యక చర్యలు వేగవంతం చేశారు. మంగళవారం కన్వేయర్ బెల్టు ద్వారా టన్నెల్ లోపల పేరుకుపో యిన బండ రాళ్లు, మట్టి, బురదను బయటకు చేరవేస్తున్నారు. బెల్టుద్వారా గంటకు 800 టన్నుల మట్టి, బండరాళ్లు బయటకు డంప్ చేస్తున్నారు. టన్నెల్ లోపల 17వేల క్యూబిక్‌ల బురద కూరుకుపోయింది. గ్యాస్‌కట్టర్‌తో బోరింగ్ మిషన్ విడిభాగాలను కటింగ్ చేస్తున్నారు. కటింగ్ భాగాలను లోకో ట్రైన్ ద్వారా బయటకు పంపుతున్నారు. లోపల చిక్కుకున్న ఎనిమిది మంది కోసం జీపీఆర్ డేటా ఆధారంగా టన్నెల్ లోపల తవ్వకాలు జరు పుతున్నారు. టీబీఎం మిషన్ ముందుభాగం, వెనుక భాగంలో చికున్నవారి కోసం తవ్వకాలు జరు పుతున్నారు. మూడు చోట్ల ఎన్‌జీఆర్‌ఐ గుర్తించిన స్థలాల్లో దాదాపు పది ఫీట్ల వరకు తవ్వకాలు జరిపినా మట్టి, నీరు మాత్రమే వస్తుంది. అదేవిధంగా టన్నెల్ పైభా గంలోంచి దాదాపు 450 మీటర్ల నుంచి టన్నెల్‌లోకి భారీగా ఊట నీరు వచ్చి చేరు తున్నది. నిమిషానికి 5వేల లీటర్ల వరకు ఊటనీరు రావ డంతో సహా యక చర్యలకు అడ్డంకిగా మారింది. ఆ నీటిని బయటకు పంపిం చే దుకు డీ వాటరింగ్ ప్రక్రియ కొన సాగుతున్నది. 12 సంస్థలకు చెందిన రెస్క్యూ బృందాలు మూడు షిఫ్టులుగా సహా యక చర్యలు చేప డుతున్నారు. టీబీఎం మిషన్ కింది భాగం, ముందుభా గంలో శిథిలాల కింద మృతదేహాలు ఉండొచ్చని తవ్వకాలు జరు పుతున్నారు. అయితే గ్రౌండ్ పెనిట్రేటింగ్ రాడార్ టెక్నాలజీ ద్వారా టన్నెల్ లోపల స్కానింగ్ చేస్తుండగా ఐదుచోట్ల మెత్తని భాగాలు ఉన్నట్లు స్కానిం గ్‌లో గుర్తించారు. టీబీఎం మిషన్ దెబ్బతిన్న ముందు, వెనుక భాగంలో మెత్తని భాగాలను గుర్తిం చారు. చిక్కుకున్న వారు అక్కడే ఉండొచ్చని భావిస్తున్నారు. సహా యక బృందాలు తీవ్రంగా శ్రమిస్తున్నా మృత దేహాల ఆచూకీ లభించక పోవడంతో కుటుంబ సభ్యులు ఆందో ళనతో ఎదురు చూస్తున్నారు.



ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లోకి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్న రెస్క్యూ టీం

**సహాయక చర్యలు వేగవంతం**

కన్వేయర్‌బెల్టు పునరుద్ధరిం చడంతో రెస్క్యూబృందాలు సహా యక చర్యలను వేగవంతం చేశారు. ఢిల్లీ నుంచి నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ ప్రతిని ధుల బృందం చేరున్నది. డిజాస్టర్ మేనేజ్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, కలెక్టర్ బాదావత్ సంతోష్ రెస్క్యూ ఆప రేషన్‌పై సమీక్ష నిర్వహిం చారు. సమావేశంలో టన్నెల్ ఇన్‌లెట్ ఆఫీస్ వద్ద రెస్క్యూ ఆపరేషన్‌లో పాల్గొం టున్న బృందాల అధికారులతో జరిపిన సమీక్షలో డైరెక్టర్ ఆఫ్ ఫైర్ సర్వీసెస్ డీజీపీ నాగిరెడ్డి, టీఎస్‌పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ, ఎస్పీ వైభవ్‌గైక్వాడ్ రఘునాథ్, కల్నల్ పరీక్షిత్ మెహ్రా, ఎన్డీఆర్‌ఎఫ్ అధికారి ప్రసన్న, హైడ్రా, సింగరేణి మైన్స్ రెస్క్యూ, ఎన్డీఆర్‌ఎఫ్, ఫైర్ సర్వీసెస్, దక్షిణ మధ్య రైల్వే ప్లాస్మా కట్టర్స్, ర్యాట్ మైనర్స్ ప్రతిని ధులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సభాస్థలిలో సర్కారు మందుల పారబోత

వనపర్తి, మార్చి 4 (నమస్తే తెలంగాణ) : ప్రభుత్వ దవాఖానల్లో గతంలో మాదిరి మందుల సరఫరా లేక పేద ప్రజలు అవస్థలు పడుతున్నారు. సర్కారు దవాఖానలకు వెళ్లే సగం మంది రోగులు బయటే మందులు కొంటున్నారు. ఈ క్రమంలో ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి బహిరం గసభ పాలిటెక్నిక్ మైదానంలో జరిగిన సంగతి విధితమే. సీఎం రాక సందర్భంగా వైద్య, ఆరో గ్య శాఖ ప్రత్యేకంగా వైద్య శిబిరం ఏర్పాటు చేసింది. ఈ శిబిరంలో ఓఆర్‌ఎస్ ప్యాకెట్ల తోపాటుమరో 20ర కాల మందులను అందుబా టులో ఉంచారు. అంతవరకు బాగానే ఉంది. అయితే.. సీఎం సభ అనంతరం మెడికల్ సిబ్బంది ఆ శిబిరంలో ఉన్న మందులను అక్కడే వదలి వేయడంతో పాటు మరి కొన్ని మందులను కాల్చి వేసిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. కాగా, మైదానంలో శిబిరాలను తొలగిస్తున్న క్రమంలో కొంత ఆలస్యంగా ఇది బయట పడింది. వైద్య సిబ్బంది చేసిన నిర్వాకాన్ని చూసిన పలు వురు అధికారులకు సమా చారం ఇచ్చారు. అప్పటికే మందులు కాలిపోవడం, మరి కొన్ని మట్టిలో కలిసి పోవడం, ఇంకా కొన్ని అటు.. ఇటుగా పడిపోవడం జరిగింది. సీఎం సభలో ప్రజల కోసం అత్యవసర పరిస్థితిని గుర్తించి ఏర్పాటు చేసిన శిబిరంలో తెచ్చిన మందులను వదిలేసిన నిర్లక్ష్య ఘటనపై జిల్లా వైద్య,ఆరో గ్య శాఖ అధికారులు సైతం సమర్థనీయంగానే వ్యవ హరించడం విమర్శలకు దారి తీసింది. జిల్లా కేంద్రంలోనే ఇంతలా సీఎం సభలో నిర్లక్ష్యం ఉంటే ఇక లోపల ఎలా ఉంటుందో అన్న సందేహాలు వెల్ల డవుతున్నాయి.



పాలిటెక్నిక్ మైదానంలోని సీఎం సభలో వైద్య, ఆరోగ్య సిబ్బంది పారబోసిన మందులు

### తప్పు జరిగింది..

సీఎం సభ ఏర్పాటు సందర్భంగా పాలిటెక్నిక్ మైదానంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో విధులు నిర్వహించిన సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవ హరిం చారు. సభ ముగిసిన వెంటనే తీసుకెళ్లాల్సి ఉండే సిబ్బంది తప్పు చేశారు. విషయం తెలిసిన వెంటనే మిగిలిన మందులను తెప్పించాం. కొన్ని ఓఆర్‌ఎస్ పాకెట్లు, మరి కొన్నిం టిని దగ్ధం చేశారు. హడా వుడిలో సిబ్బంది ఇంటికి వెళ్లి పోవడం వల్ల శిబిరంలోని మందులు అక్కడే ఉండిపో యాయి

– శ్రీనివాసులు, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి, వనపర్తి

# బంగారం కోసమే తవ్వకాలు

బిజినేపల్లి, మార్చి 4 : మండలంలోని వట్టెం గ్రామ సమీపంలో గత శనివారం కొందరు వ్యక్తులు క్షుద్ర పూజలు, నరబలి ఇచ్చేందుకు పూనుకున్నారని వస్తున్న వార్తలు అవాస్తమని, కేవలం అక్కడ బంగారం కోసం తవ్వకాలు జరిపారని నాగర్‌కర్నూల్ డీఎస్పీ శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం బిజినేపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఆయన విలేకరుల సమావేశంలో ఘటనకు సంబంధిం చిన వివ రాలు వెల్ల డించారు. రాంరెడ్డిపల్లి తండాకు చెందిన జైపా ల్‌నాయక్ సుమారు రెండు వారాల కిందట తన పిల్లలు బిజినేప ల్లిలోని పాఠశాలలో చదువుతుం డగా వారికోసం మండల కేంద్రానికి వచ్చారు. ఈ సందర్భంగా రహదారి కూడలిలో దుకా ణంలో టీ తాగుతుం డగా అక్కడే కొందరు గుంపుగా ఉన్న వ్యక్తులు కొత్త కోటకు చెందిన గుర్తు తెలియని ఓ పెద్ద మనిషి బోరుపా యింట్ మంచిగా చూస్తా డని జైపాల్‌నాయక్‌కు చెప్పారు. కాగా తాను సాగు చేసిన మొక్కజొన్న నీరు లేక ఎండుతుందని, తన పొలంలో బోరు పాయింట్ చూడాలని సదరు పెద్ద మని షిని జైపాల్‌నాయక్ తన పొలం వద్దకు తీసుకెళ్లాడన్నారు. బోరుపాయింట్ చూసే వ్యక్తి జైపా ల్‌నాయక్ పొలం అంతా తిరిగి నీ పొలంలో రాయి ఉందని, నీళ్లు పడవని చెప్పి చివరకు ఒక పుట్ట వద్దకు వెళ్లి ఇక్కడ తవ్వకాలు జరిపితే బంగారం దొరుకు తుందని చెప్పి వెళ్లి పోయాడన్నారు. దీంతో జైపా ల్‌నాయక్ బంధువు అయిన వంగూరు మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన తిరుపతినాయక్‌కు ఫోన్ చేపి పిలిపిం చుకున్నారు. కాగా గత శనివారం సాయంత్రం జైపా ల్‌నాయక్, తిరుపతినాయక్‌లు మద్యం సేవించి ఆ పుట్ట వద్దకు వెళ్లి బంగారం కోసం సాయంత్రం వేళలో తవ్వకాలు జరు పుతుండగా గమనిం చిన చుట్టుపక్కల వారు వెంబడిం చడంతో అక్కడి నుంచి వెళ్లి పోయారు. దీంతో విషయం తెలిసిన స్థానిక పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని విచారణ నిర్వహించినట్లు డీఎస్పీ తెలిపారు. కాగా తిరుప తినాయక్ అనే వ్యక్తి పెద్దమ్మ వద్దకు పోదాం అంటూ తన కూతురును వెంట పెట్టుకొని రావడం జరిగిందని, మైనర్ బాలిక నరబలి అనేది అవాస్తవమన్నారు. వీరు కూడా బంగారం ఉందని వృద్ధుడు చెప్పడంతో తవ్వకాలు జరిపారే తప్పా గుప్తని ధుల కోసం కాదన్నారు. ఈ ఘటనపై సుమోటో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరు పుతున్నట్లు డీఎస్పీ వెల్ల డించారు. సమా వేశంలో ఎస్సై శ్రీనివా సులుతో పాటు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# భయం వీడితే జయం మీదే..

- నేటి నుంచి ఇంటర్ పరీక్షలు
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 124 పరీక్షా కేంద్రాలు
- హాజరు కానున్న 52,683 మంది విద్యార్థులు
- నిమిషం నిబంధన సడలింపు



గద్వాలలో నెంబర్లను పరిశీలిస్తున్న ఇంటర్ నోడల్ అధికారి

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, మార్చి 4 : పరీక్షలు అంటేనే ఓ తెలియని భయం విద్యార్థుల్లో నెలకొంటుంది. రెండు ఏండ్లుగా కష్టపడి చదివి పరీక్షల సమయంలో ఒత్తిడికి గురవుతుంటారు. అందరిలో ఫస్ట్‌క్లాస్ రావాలన్న తపన ఉంటుంది. ఆ సమ యంలో కొందరు విద్యార్థులు భయాందో ళనలకు గురికావడం.. తీవ్ర ఒత్తిడికి గురువ్వడం చూస్తుంటాం.. అలాంటి వత్తిడిలకు...భయాలకు చోటు ఇవ్వకుండా విజయమే లక్ష్యంగా ముందడుగు వేసి లక్ష్యాన్ని చేరుకోవాలని విద్యా వేత్తలు ఇంటర్ విద్యార్థులకు సూచిస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. అలాగే ఒకేషనల్ కోర్సుకు సంబంధించిన పరీక్షలు కూడా ప్రారంభం కానున్నాయి. పరీక్ష ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కొనసా గనున్నది. ఈ పరీక్షలకు మహబూబ్‌నగర్ జిల్లాలో 36 పరీక్షా కేంద్రాల్లో ప్రథమ సంవత్సరం జనరల్ 8,916, ఒకేషనల్ 2006 మొత్తం 10,922 మంది విద్యార్థులు పరీక్షలు రాయనుం డగా.. ద్వితీయ సంవత్సరం జనరల్ 8269, ఒకేషనల్ 1721 మొత్తం 9,947 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. గద్వాల జిల్లాలో 14 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా ఇంటర్ మొదటి సంవత్సరంలో జనరల్ 3,260 మంది, ద్వితీయ సంవత్సరంలో 3,396మంది, అలాగే ఒకేషనల్ కోర్సు విద్యార్థుల మొదటి సంవత్సరంలో 797మంది, ద్వితీయ సంవత్సంలో 715 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. అదేవిధంగా ప్రైవేట్ విద్యార్థులు 173మంది విద్యార్థుల పరీక్షలు రాయనున్నారు. మొత్తం 8,341మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో 33 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా ఇంటర్ మొదటి సంవత్సరానికి సంబంధిం చిన 6,477, ద్వితీయ సంవత్సరానికి సంబం ధించి 6,977 మంది మొత్తం 13,454 మంది పరీక్షలకు హాజరు కానున్నారు. వనపర్తి జిల్లాలో 25 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా మొదటి సంవత్సరం విద్యార్థులు 6,457, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 5,693 మంది మొత్తం 12,150 మంది పరీక్షలకు హాజరు కానున్నారు. నారా యణపేట జిల్లాలో 16 పరీక్షా కేంద్రాల్లో ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మొత్తం 8,791 మంది పరీక్షలు రాయనున్నట్లు అధికారులు తెలిపారు. గతంలో ఉన్న నిముషం ఆలస్యాన్ని నిబంధనను ప్రభుత్వం సడలించింది.

# నేడు టీబీ డ్యాం నుంచి..

- జాయింట్ ఇండెంట్ నీటి విడుదల

అయిజ, మార్చి 4 : తెలంగాణ, ఏపీ రాష్ట్రాల జాయింట్ ఇండెంట్ నీటిని బుధవారం నుంచి కర్ణాటకలోని తుంగభద్ర డ్యాం ద్వారా విడుదల చేస్తున్నట్లు ఆర్డీఎస్ ఈఈ విజయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆర్డీఎస్ ఇండెంట్ 1.057 టీఎం సీలు, ఏపీలోని కేసీ కెనాల్ ఇండెంట్ 1.061 టీఎం సీల నీటిని జాయింట్‌గా 9 రోజుల పాటు విడుదల చేయనున్నట్లు ఆయన వెల్లడిం చారు. కేసీ కెనాల్ 2,500 క్యూసెక్కులు, ఆర్డీఎస్ నీటి వాటా 1,500 క్యూసెక్కులను రోజుకు 4 వేల క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆర్డీఎస్ ఆయకట్టులో యాసం గిలో సాగు చేసిన వరి, మొక్కజొన్న, మిరప, వేరుశనగ పంటలకు తడులు ఇస్తామని తెలిపారు. ఈ నెల 9లోగా ఆర్డీఎస్ ఆనకట్టకు నీరు చేరుకునే అవ కాశం ఉంటుందని చెప్పారు. ఈ నెల 9 వరకు నీటి సరఫరా అంతంత మాత్రం వస్తుందని, రైతులు ఆందో ళన చెందవద్దని, పంటలకు నీటిని అందించేం దుకు జాయింట్ ఇండెంట్ విడుదలకు చర్యలు తీసుకున్నామని ఆయన తెలిపారు.

***ముగిసిన ఇరు రాష్ట్రాల నీటి కోటా..***

తుంగభద్ర నది జలాలను అనుసరించి కేటాయిం పులు జరిపిన నీటి కోటా ముగిసింది. ఈ ఏడాది టీబీ డ్యాంకు వచ్చిన వరద జలాల ప్రకారం తెలంగాణలోని ఆర్డీఎస్ ప్రాజెక్టుకు 5.896 టీఎం సీలు, ఏపీ రాష్ట్ర పరి ధిలోని కేసీ కెనాల్‌కు 9.34 టీఎం సీల నీటిని తుంగభద్ర బోర్డు కేటా యించింది. టీబీ బోర్డు కేటా యిం పులకు అను గుణంగా ఆర్డీఎస్, కేసీ కెనాల్ ఇండెం టును టీబీ డ్యాం నుంచి జాయిం ట్‌గా నీటిని విడుదల చేసుకుని ఇరు రాష్ట్రాల పరి ధిలోని ఆయకట్టుకు సాగు, తాగునీటి అవస రాలకు వినియో గించుకోవాలని బోర్డు సూచించింది. అందుకనుగుణంగా ఈ ఏడాది ఆర్డీఎస్ నీటివా టాతో పాటు కేసీ కెనాల్ ఇండెంట్‌ను కలిసి విడుదల చేశామని ఆర్డీఎస్ ఈఈ విజయ్‌కుమా ర్ రెడ్డి తెలిపారు. ప్రస్తుతం చివరి ఇండెంట్ అని, ఈ ఇండెంట్‌తో టీబీ డ్యాంలో ఇరు రాష్ట్రాల నీటి కోటా పూర్తి అయిన ట్లేనని వెల్లడించారు. ఈ నెల 15 వరకు ఆర్డీఎస్ ఆయకట్టుకు సాగునీరు అందించనున్నట్లు తెలిపారు. మార్చి 18 వరకు మాత్రమే తుమ్మిళ్ల ఎత్తి పోతల పథకం పంపులు నడుస్తా యని, ఆ తర్వాత సుంకేసుల బ్యారేజీ నీటిని తాగునీటి అవసరాలకు ఏపీలోని కర్నూల్ జిల్లాకు ఉప యోగించడం జరు గుతుందని వివరించారు. ఈ అవకా శాన్ని ఆర్డీఎస్ రైతాంగం పంటలకు తడులు పూర్తి చేసుకోవాలని సూచిం చారు.

# ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలి

- ఇంటర్ విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పిన మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి



వనపర్తి, టౌన్ మార్చి 4 : నేటి (బుధవారం) నుంచి జరు గనున్న ఇంటర్ పరీక్షలకు హాజరైయ్యే వి ద్యార్థులు ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో ఎలాంటి ఒత్తిడి లేకుండా, పరీక్షలు రాయాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరం జన్‌రెడ్డి మంగళవారం ప్రకటనలో విద్యార్థులకు సూచిం చారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధిం చాలని కోరారు. ప్రభుత్వం నిర్ణయిం చిన నిర్ణీత సమయానికి హాల్ టికెట్, పెన్ను లు, పెన్సిళ్లు, ప్యాడ్‌లతో పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని ఆయ న సూచించడంతో పాటు అందరికీ ఆల్ ద బెస్ట్ చెప్పారు.